క్లుప్తంగా

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

నకిరేకల్: హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మి ఆస్పత్రి ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్య సిబ్బంది రమేష్, రాజు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పసల మరియదాసు, కార్యదర్శి సోమయ్య, ప్రచార కార్యదర్శి శివకోటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆలయ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని పానగల్లులో గల శ్రీశంకర గోశాల శ్రీప్రహల్లాద వరద లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షికోత్సవాల పోస్టర్‌ను శనివారం ఆలయ కమిటీ సభ్యులు దేవాలయంలో ఆవిష్కరించారు. ఆదివారం నుంచి మంగళవారం వరకు ఆలయంలో మహా కుంభాభిషేకం, అలంకారం, బలి నివేదన, పూర్ణాహుతి, శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాపోలు శ్రీనివాస్, తోట రామాంజనేయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో కూర్చున్న మహిళలు

మునుగోడు: మండలంలోని కిష్టాపురంలో చేపట్టిన ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం కూడా కొనసాగింది. ఈ దీక్షలో గ్రామానికి చెందిన మహిళలు కూర్చున్నారు. వారికి ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు తదితరులు మద్దతు పలికారు. దీక్షలో మహిళా సంఘం సభ్యులు స్వరూప, వసుమతి, లక్ష్మిదేవమ్మ, సుజాత, భారతమ్మ, లలిత, యాదమ్మ, సునీత, గీత, క్రిష్ణమ్మ, కమలమ్మ, లక్ష్మమ్మ, నర్సమ్మ, చిన యాదమ్మ పాల్గొన్నారు.

పాడి ఆవు మృతి

మర్రిగూడ: విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతిచెందిన సంఘటన మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లిలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కావటి శ్రీను తను కౌలు చేస్తున్న వ్యవసాయ పొలం వద్దకు తన ఆవును తోలుకెళ్తుండగా సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి మేత మేస్తూ విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. మృతిచెందిన పాడి ఆవు విలువ రూ.70వేలు ఉంటుందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

2కే రన్ విజయవంతం చేయాలి

రామగిరి(నల్లగొండ): రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీలో రెజ్లింగ్ క్రీడాకారులు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఉదయం 6గంటలకు నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి వీటీ కాలనీలోని వివేకానంద విగ్రహం వరకు ఈ రన్ నిర్వహిస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వరికొయ్యలకు నిప్పు



మంటలను ఆర్పుతున్న ఎస్‌ఐ శ్రీను

వేములపల్లి: మండలంలోని రావులపెంట గ్రామంలో శనివారం ప్రమాదం తప్పింది. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పొలాల్లోని వరికొయలకు నిప్పంటించడంతో పెద్ద ఎత్తున మంటలు అంటుకున్నాయి. మంటలు 30 ఎకరాలకు అంటుకోగా గ్రామ శివారులోని ఇళ్ల వద్దకు మంటలు చేరుకోగా గ్రామస్తులు ఆందోళన చెందారు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం అందించగా తహసీల్దార్ వెంకటేశం, ఎస్‌ఐ శ్రీనులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించి ఫైర్ ఇంజన్‌ను రప్పించి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



కేతేపల్లి: భీమారంలో ఎడ్ల బండిపై ర్యాలీగా వెళ్తున్న బడుగుల లింగయ్య



నల్లగొండ రూరల్: వెలుగుపల్లిలో ట్రాక్టర్లతో ర్యాలీగా వెళ్తున్న రైతులు

- రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్

కేతేపల్లి: తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కేతేపల్లి మండలంలోని భీమారం రైతు వేదికలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా వంటి పథకాలు దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే అమలవుతున్నాయని అన్నారు. అంతకు ముందు ఎడ్ల బండిపై ర్యాలీగా రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఏఓ పురుషోత్తం, ఏఈఓ ఉమేష్ సింగిల్‌విండో వైస్ చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సర్పంచులు కొండ సరిత, అశ్విని, రైతుబంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

నల్లగొండ మండల పరిధిలో..

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని అప్పాజీపేటలో ఏపీడీ శైలజ, పానగల్‌లో మండల వ్యవసాయ అధికారి సుమన్‌రామన్, తొరగల్‌లో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, దోమలపల్లిలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, దండెంపల్లిలో ఉద్యాన, పట్టు అధికారి అనంతరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను రైతులకు వివరించారు. అంతకు ముందు అన్ని గ్రామాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీగా రైతు వేదికల వద్దకు చేరుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, అధికారులు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలో నిర్వహించిన రైతు దినోత్సవంలో తిప్పర్తి పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, తహసీల్దార్ కృష్ణయ్య, సర్పంచ్‌లు సుశీలపరశురాములు, వెంకట్‌రామిరెడ్డి, సిరిగిరి పద్మవెంకట్‌రెడ్డి, మర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: మునుగోడు, పలివెల గ్రామాల్లో నిర్వహించిన రైతు దినోత్సవంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారబోయిన స్వరూపరాణి పాల్గొని మాట్లాడారు. రైతు బంధు, మిషన్ కాకతీయ పథకాలతో తెలంగాణలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, గజ్జల బాలరాజుగౌడ్, ఎంపీటీసీలు చెర్కు క్రిష్ణయ్య, బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్: మండలంలోని అయిటిపాముల, కట్టంగూర్, పామనగుండ్లలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎడ్ల బండ్లతో రైతులు, ప్రజాప్రతినిధులు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఏఓ శ్రీనివాస్, ఎంపీఓ అతర్ పర్వేజ్, డీటీ కుమార్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగోని రాములు తదిత రులు ఉన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: మండలంలోని కేతేపల్లి, గుడివాడ, భీమారం క్లస్టర్ల పరిధిలో రైతులు, ప్రజాప్రతినిధులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను అలంకరించి ర్యాలీగా రైతు వేదికల వద్దకు చేరుకున్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొని వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర సమాచారాన్ని రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఏఓ బి. పురుషోత్తం, ఏఈఓలు బాలరాజు, వీరేష్, ఉమేష్, ఎంపీటీసీ ఎ. వెంకన్న, సర్పంచులు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జటంగి ముత్తమ్మ, కోట వెంకటేశ్వరావు, కట్ట శ్రవణ్, బచ్చు జానకిరాములు, కొండ సరిత, జాల వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: మండలంలోని మర్రిగూడ, తమ్మడపల్లి, కుదాభక్షపల్లి, లెంకలపల్లి, దామెరభీమనపల్లి, యరగండ్లపల్లి, అంతంపేట క్లస్టర్ల పరిధిలో రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఏఓ ఆవుల స్పందన, తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్, ఎంపీఓ ఝాన్సీ, ఏపీఓ వెంకటేశం, ఏపీఎం హరి, ఏఈవోలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: చిట్యాలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అదేవిధంగా గుండ్రాంపల్లిలో ఎంపీపీ కొలను సునీతావెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో, చిన్నకాపర్తిలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో బీఆర్‌ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, చిట్యాల, వెలిమినేడు పీఏసీఎస్‌ల చైర్మన్‌లు సుంకరి భిక్షంగౌడ్, రుద్రారపు భిక్షం, వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఈఓలు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండల కేంద్రంతో పాటు వల్లాల, ఎన్‌జీ కొత్తపల్లి, చిత్తలూరు, మాదారంకలాన్ క్లస్టర్ల పరిధిలో రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీగా రైతు వేదికల వద్దకు చేరుకున్నారు. ఆయా క్లస్టర్ల ఇన్‌చార్జిలు ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రమీల, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, ఏఎంసీ చైర్మన్ మామిడి తేజస్వి, ఏఓ సౌమ్యశృతి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు



మునుగోడు: పలివెల గ్రామంలో మాట్లాడుతున్న నారబోయిన స్వరూపరాణి



కేతేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, అధికారులు



మర్రిగూడ: ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ మోహన్‌రెడ్డి తదితరులు



కట్టంగూర్: ఎడ్ల బండ్ల ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ బలరాములు



రామగిరి: మాట్లాడుతున్న తిప్పర్తి పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: రాష్ట్రంలోని రైతులు ఆర్థికాభివృద్ధి చెందేలా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలుచేసి రైతు పక్షపాతిగా నిలిచారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎడ్ల బండిపై ర్యాలీగా గ్రామంలోని రైతు వేదిక వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం రైతులకు అందించని పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతు బంధు, రైతు బీమాతో పాటు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మద్దతు ధరతో రైతులకు ఎంతో మేలు కల్గుతుందన్నారు. రానున్న రోజుల్లో నక్కలగండి ప్రాజెక్టు నుంచి మునుగోడు నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ సాగు నీరందించేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, ఏడీఏ ఎల్లయ్య, సర్పంచులు పందుల మారయ్య, పానుగంటి పారిజాత, ఎంపీటీసీ బోల్గూరి లింగయ్య, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



చండూరు: పుల్లెంల గ్రామంలో ఎద్దుల బండిపై వెళ్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

రైతుల అభివృద్ధే లక్ష్యం..

చండూరు: తెలంగాణలో రైతుల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మండలం పుల్లెంల గ్రామంలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అదేవిధంగా గట్టుప్పల మండల కేంద్రంతో పాటు అంతంపేట, నాంపురం గ్రామాల్లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఏఓ మల్లేశం, కార్యదర్శి షఫీ, ఏఈఓ నవనద, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో అగ్రగామిగా తెలంగాణ



కనగల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



రామగిరి: తిప్పర్తిలో మాట్లాడుతున్న కలెక్టర్

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తిప్పర్తి రైతు వేదికలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 ఏండ్లలోనే పంటల ఉత్పత్తిలో రికార్డు సృష్టిస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. యాసంగిలో రైతులకు ఇబ్బంది లేకుండా 45రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యిందన్నారు. రైతులు పంటల సాగుతో పాటు పాడి పరిశ్రమ, ఆయిల్ పాం, కూరగాయల సాగుపై దృష్టి సారించాలన్నారు. కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యాసంగిలో నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 6.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు సులభతరం అయ్యాయన్నారు. అనంతరం వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంబించిన ఆదర్శ రైతులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, సర్పంచ్ రొట్టెల రమేష్, వ్యవసాయ ఏడీ హుస్సేన్ బాబు, శ్రవణ్, ఏఓ సన్నీ రాజ్, పీఆర్ డీఈ నాగయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, రైతు బంధు జిల్లా సభ్యురాలు వనపర్తి జ్యోతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందుల రేణుకలక్ష్మయ్య, సర్పంచులు ఎర్రమాద కవిత, భాస్కర్‌రెడ్డి, పోకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు దినోత్సవానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఎడ్ల బండిపై ర్యాలీగా వచ్చి పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పగిడిమర్రి, చినమాదరం, జి. యడవల్లి, చర్లగౌరారం రైతు వేదికల్లో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ జయచంద్రారెడ్డి, ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, గోన రవీందర్‌రావు, ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఏఓ అమరేందర్‌గౌడ్, ఎంపీఓ ముజీపోద్దీన్, నరహరి ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

ఎంజీయూ (నల్లగొండ రూరల్): యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా శనివారం నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టు అధ్యాపకులు మాట్లాడుతూ.. యూజీసీ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉండి దశాబ్దానికి పైగా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల సేవలను గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడంలో భాగంగానే మానవహారం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు మధు, అమరేందర్, చారి, రమేష్, మధుసూదన్‌రెడ్డి, రామచంద్రు, అంజనేయులు, ఆదిరెడ్డి, పండరయ్య, శ్రీధర్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఎంజీయూ ఎదుట మానవహారం నిర్వహిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



వట్టిమర్తిలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వివరిస్తున్న అధికారులు

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలో శనివారం కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్ సంస్థ, స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎస్‌వీఎన్‌డీఆర్‌ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో రైతు దినోత్సవం సందర్భంగా ఆ గ్రామంలోని రైతులకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరి సాగులో మిథేన్ కాలుష్యకారకాల విడుదలను తగ్గించేందుకు గాను తడి-పొడి పద్ధతిని రైతులకు వ్యవసాయ అధికారులు వివరించారు. అంతేకాకుండా చీడపీడల నివారణ చర్యలు, తక్కువ నీటితో పండించే పంటల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వీఎన్‌డీఆర్‌ఎస్ నల్లగొండ క్లస్టర్ సూపర్‌వైజర్ జాల లింగస్వామి, మండల కోఆర్డినేటర్ ఉయ్యాల రాజు, సాగర్ల నరేష్, గౌస్‌మియా, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు

చండూరు(గట్టుప్పల): గట్టుప్పల మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామి, సూరమాంబా ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రాష్ట్ర గీతకార్మిక సహకార, ఆర్థిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచ్ ఇడెం రోజా, నారబోయిన రవికుమార్, ఎంపీటీసీ అవ్వారి గీత పాల్గొన్నారు.



కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, పల్లె రవికుమార్ తదితరులు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

మర్రిగూడ: మండల పరిధిలోని యరగండ్లపల్లి గ్రామంలో శనివారం బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించనున్నట్లు గ్రామ సర్పంచ్ మాడం శాంతమ్మవెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దంటు జ్యోతిజగదీశ్వర్, జమ్ముల వెంకటేష్, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి



నకిరేకల్: పాలెం గ్రామంలో బడి బాట ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు



మునుగోడు: దుబ్బకాల్వలో అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు



చిట్యాల: బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

నకిరేకల్: బడీడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంటల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం గ్రామంలో బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహాచారి, నర్సయ్య, సుష్మ, యాదమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ మాచర్ల సైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

చిట్యాల: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల అడ్మిషన్లు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, హెచ్‌ఎం గోగికార్ మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: మండల పరిధిలోని రేగట్టి, కురంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కడారి కృష్ణయ్యయాదవ్, హెచ్‌ఎంలు మురారిశెట్టి రమేష్, బి. నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్లు, ఖాన్, వెంకన్న ఎస్‌ఎంసీ చైర్మన్ పంబాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శనివారం మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బడిలో చేరే విద్యార్థుల జాబితాను తయారు చేసుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతుల గురించి తెలియజేశారు.

మునుగోడులో..

మునుగోడు: మండలంలోని దుబ్బకాల్వ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం యూసుఫ్ పాష, ఉప సర్పంచ్ కొండ వెంకన్న, ఎస్‌ఎంసీ చైర్మన్ దండు వెంకటయ్య, ఉపాధ్యాయురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పలలో..

చండూరు(గట్టుప్పల): గట్టుప్పల మండలం తేరటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బడిబాట కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాంనాయక్ తన కవితలతో గ్రామస్తులకు ప్రభుత్వ బడులు, పిల్లల చదువు గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహ, రాణి తదితరులు పాల్గొన్నారు.



కనగల్ మండలం రేగట్టి గ్రామంలో..



మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో..



చండూరు(గట్టుప్పల): తేరటపల్లిలో..